విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఉదయగిరి ఇరిగేషన్ డిఈగా చంద్రమౌళి

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక డివిజన్ జలవనరుల శాఖ డివిజన్ ఇంజనీర్గా గా కందుకూరి చంద్రమౌళి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆత్మకూరు ఈఈ వెంకటేశ్వర్లు చంద్రమౌళికి పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఏఐ స్థాయి నుంచి డిఈగా తనకు పదవి బాధ్యతలు అప్పగించినందుకు ఉన్నతాధికారులకు రుణపడి ఉంటాను అన్నారు. వారు తన పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తానన్నారు. డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా తోటి సిబ్బందిని అప్రమత్తం చేసి విధులు నిర్వహిస్తానన్నారు. ఈ సందర్భంగా ఆ శాఖ సిబ్బంది ఆయనకు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. వైఎస్ఆర్సిపి ఉదయగిరి మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి తన అనుచరులతో కలిసి డిఈని ఘన సన్మానం చేశారు.

డాక్టర్ రాజ్యలక్ష్మి సేవలు భేష్

విశాలాంధ్ర-ఉలవపాడు : మండల పరిధిలోని చాకిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రాజ్యలక్ష్మి సేవలపై మండలంలోని పలువురు ప్రసంసిస్తున్నారు. వృత్తిపట్ల అంకితభావం పేద ప్రజలకు సేవ చేయాలనే తత్వం రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ గర్భవతులకు బాలింతలకు ఎప్పటికప్పుడు సూచనలు అందజేశారు. ముఖ్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో తన వంతు క్రియాశీలక పాత్రను పోషిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఆరోగ్య సురక్షిత కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగేందుకు పలువురు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ రాజ్యలక్ష్మి ముందు వరుసలో నిలబడి అటు సిబ్బందిని ఇటు వచ్చిన నూతన వైద్యులను సమన్వయపరచుకుంటూ తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న ప్రతి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో రోగులకు చికిత్స అం దించే దిశగా ఆమె చేస్తున్న కృషిని పలువురు ప్రశంసి స్తున్నారు.

అందరికీ ఆరోగ్యం- జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర -మనుబోలు: రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఏ కుటుంబం అనారోగ్యం బారిన పడకూడదనే ఉద్దేశంతో అందరికీ ఆరోగ్యం జగన్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉపయోగపడుతుందని మనుబోలు జడ్పిటిసి చిట్టమూరు అనితమ్మ పేర్కొన్నారు. గురువారం స్థానిక మనుబోలులో మండలం ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వివిధ రకాల టెస్టులు చేసి మందులు ఇవ్వడం జరి గింది. ప్రజలందరూ కూడా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును విని యోగించుకోవాలని మనుబోలు ఉప సర్పంచ్ జెసిఎస్ మండల కన్వీనర్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి కోరారు. స్థానిక వైద్యాధికారి సుబ్బరాజు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతంగా నడుస్తుందని తెలిపారు. పెద్ద ఎత్తున ప్రతి క్యాంపులో పాల్గొని పరీక్షలుచేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి. హరి గోపాల్ రెడ్డి, సర్పంచ్ కంచి పద్మమ్మ .ఎంపీటీసీ దువ్వూరు రాజేశ్వరమ్మ. వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వై నాట్ 175 సాధించడం ఖాయం

ఉదయగిరి నుంచి రాజన్న గెలుపు తథ్యం:మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జిలాని భాష

విశాలాంధ్ర-వరికుంటపాడు: మాట తప్పని మడమ తిప్పని నాయకుడు జగనన్న అని రాష్ట్ర ప్రజలు విశ్వసి స్తున్నారని మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జిలాని భాష అన్నారు. స్థానిక కోఆప్షన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెర వేర్చిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చరిత్ర సృష్టిం చారని ఆయన అన్నారు. నవరత్నాల పథకాలతో ప్రతి గడపకు ప్రతి సంక్షేమ పథకం చేరిందన్నారు. దేశం లోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన సచివాల వ్యవస్థ ద్వారా ప్రజలకు పాలన సౌలభ్యం కల్పించాడని, దేశంలో ఏ రాష్ట్రంలో ఈ సౌకర్యం లేదని ఆయన అన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఎన్నో రకాల ధ్రువీకరణ పత్రాలను 24 గంటల వ్యవధిలోనే ప్రజలకు అందిస్తూ యావత్ దేశాన్ని మన రాష్ట్రం వైపు చూసేలా చేశాడని తెలిపారు. ఇంకో అడుగు ముందుకేసి పేద కుటుంబాల్లో విద్య, వైద్యానికి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వారి గడపల వద్దకే ప్రభుత్వ వైద్యాధికారులను రప్పించి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రక్త పరీక్షలు ఆరోగ్య పరీక్షలు నిర్వ హించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయమని ఆయన అన్నారు. ఉదయగిరి నుంచి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి విజయ దుంబిది మోగించడం ఖాయమని ఆయన అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లు వై నాట్ 175 సాధించి మరొక సారి జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి కావడం తథ్యం అని అన్నారు. రాబోవు రోజుల్లో పల్లెనిద్ర, బస్సు యాత్రతో ప్రజలతో మమేకం కానున్నారని తెలిపారు. టిడిపి నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ చంద్రబాబు చేసిన తప్పును సమర్థిస్తున్నారని, తప్పు చేసిన నాయకుడు ఎంతటి వారైనా శిక్ష అనుభవించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న అంగన్‌వాడీ స్టాల్స్

విశాలాంధ్ర - ఉలవపాడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షిత కార్యక్రమం మండల పరిధిలో ని చాగల్లు సచివాలయ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు రోగులను పరిశీలించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన పోషకాహార విలువలు తెలిపే స్టాల్స్ అధికారులను, ప్రజా ప్రతినిధులను, గ్రామస్తులను ఆకర్షించాయి. వీరేపల్లి సెక్టార్ పరిధిలో సిడిపిఓ విజయ్ కుమారి సూపర్వైజర్ విజయలక్ష్మి పర్యవేక్షణలో అంగన్‌వాడి స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాధారణంగా ప్రతి పల్లెటూర్లలో దొరికేటువంటి మునగాకుతో తయారు చేసిన సుమారు 26 రకాల వంటకాలు, పోషకాహార విలువలు కలిగిన మునగాకుతో కలిగే ప్రయోజనాలు, ఆకుకూరలు, పండ్లు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే వివిధ రకాల పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలియజేశారు. గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన పలు రకాల జాగ్రత్తలపై సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెంచమ్మ, ఎంఈఓ ప్రసాద్‌రావు, చాగల్లు వైసిపి నాయకులు లేళ్లపల్లి చంద్రశేఖరరావు, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, మహిళా పోలీస్ మాధురి, స్థానిక ఆరోగ్య సిబ్బంది డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పరిశ్రమలు ఎక్కడ: సిఐటియు జిల్లా కార్యదర్శి కటారి అజయ్ కుమార్

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి లేక యువత పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కటారి అజయ్ కుమార్ అన్నారు. ఆయన గురువారం బుచ్చిరెడ్డిపాళెంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధికై సీతారాంపురం నుండి నెల్లూరుకు వెళ్తున్న పాదయాత్ర దళంలో పాల్గొని ప్రసంగించారు. జిల్లాలు విభజన జరిగాక ముందు నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా విశాఖ జిల్లాలో పోటీపడెదని, సాగులో రాష్ట్రంలో ముందు ఉండేదని అన్నారు. జిల్లాల వికేంద్రీకరణలో భాగంగా నెల్లూరు జిల్లా కూచించుకుపోయి పారిశ్రామిక ప్రాంతం మొత్తం పక్క జిల్లాకి పోయిందన్నారు. ఈ జిల్లాలో సీతారాంపురం నుండి నెల్లూరు వరకు తాము పాదయాత్ర చేసిన ప్రాంతాలు ఎక్కడా ఒక పరిశ్రమ కూడా లేదన్నారు. కోవూరు ప్రాంతంలోని సహకార చక్కర కర్మాగారం గత ప్రభుత్వ నిర్వాకంతో మూత పడిందన్నారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ఈ ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తారని చేసిన వాగ్దానం నీటిమూటయిందన్నారు. యువతకు ఉపాధి చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంద న్నారు. జిల్లాలో సోమశిల ప్రాజెక్టు, పెన్నా డెల్టా ఉన్న రైతులకు సాగునీరు ప్రజలకు తాగునీరు అందడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని సోమశిల హై లెవెల్ కెనాల్‌ను రాళ్ళపాడు ప్రాజెక్టు, సీతారాం సాగరు ప్రాజెక్టు, గండిపాలెం ప్రాజెక్టు, పెద్దిరెడ్డిపల్లి, సర్వేపల్లి రిజర్వాయర్లను ఆధునికరించాలన్నారు. కృష్ణపట్నం, రామయపట్నం పోర్టులు అనుసంధానం చేసి పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు 75% ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. రామాయపట్నం పోర్ట్ కేంద్ర నిధులతో నిర్మించాలని డిమాండ్ చేశారు. ఉపాధి పథకం పని దినాలను రెండు వందల రోజులకు పెంచి రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలన్నారు. పెన్నా డెల్టా ఆధునికరించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, నెల్లూరు నగరంలో అర్ధంతరంగా ఆగిపోయిన డ్రైనేజీ పనులు పునర్ధతరించాలన్నారు. రాచర్లపాడు ఇఫ్కో కిసాన్ సెజ్, సర్వే పల్లి క్రిభ్‌కో, క్రిష్ణపట్నం రిలయన్స్, నారంపేట ఇండస్ట్రియల్ పార్కు ప్రాంతాల్లో సేకరించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్బికేలు, యఫ్‌సిఐల ద్వారా కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పుల్లయ్య లక్ష్మీపతి, వెంకమరాజు, వెంగయ్య, గురునాథం, నాగేశ్వరరావు, గండవరపు శ్రీనివాసులు చల్లకొలుసు మల్లికార్జున, అంకయ్య, పుట్టెదు మల్లికార్జున, తంబి రమణయ్య, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

సిద్దవరంలో జగనన్న అరోగ్య సురక్షా క్యాంప్

విశాలాంధ్ర:రాపూరు: ఇంటింటికి వైద్యం,జగనన్న అరోగ్య సురక్షా క్యాంప్ గురువారం రాపూరు మండలం లోని సిద్దవరం గ్రామ సచివాలయంలో ప్రాంగణంలో వై ఎస్ఆర్ సిపి తిరుపతి పార్లమెంటు జిల్లా కార్యవర్గ సభ్య లు సిద్ద వరం గ్రామ ప్రముఖులు కయ్యూరి చెంచు రామిరెడ్డి,వైస్ ఎం పిపి పోలంరెడ్డి పెంచల రెడ్డిల ప్రత్యక్ష పర్యవేక్షణ లో ము ఖ్య అతిధులుగా మండల ప్ర ముఖులు రాపూరు మండల వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు పాప కన్ను దయాకర్ రెడ్డి,రాపూరు మండల వ్యవసాయ సలహ మండలి చెర్మన్, ప్రముఖపుణ్య క్షేత్రమైన పెంచలకోన దెవస్థాన పాలకవర్గ మాజీ చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, పెనుబర్తి స్థానికులు మండల నాయకులు లీలా మోహన్ రెడ్డి,పాల్గొన్న కార్య క్రమంలో మండల ఎంపిండిఓ అప్పాజీ అద్వార్యాన జరిగిన జగనన్న అరోగ్య సురక్షా మం డలం లోని వెపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా క్టర్ సూర్య దర్మంద్ర,డాక్టర్‌లు సిబ్బందితో కార్యక్ర మం నిర్వహిం చిన కార్యక్రంలో పాపకన్ను దయా కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వైద్య సహాయం అందించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమన్నారు. వైద్యులు రోగులకు ఉచితంగా వైద్య సేవలతో పాటు మందులను కూ డా పంపిణీ చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ ములో మండలం నాయకులు కయ్యూరి మొరలీ మోహన్ రెడ్డి, మూరంరెడ్డి మధు సూద రెడ్డి,లీలా మోహన్ రెడ్డి, శ్రీహరి రెడ్డి,సర్పంచ్,ఎంఈఓ జిలాని బాషా,కోలా నాగేశ్వరావు, అంగన్వాడి సిబ్బంది, కార్య కర్తలు,పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, ఎఎన్ఎంలు,అంశా వర్కర్లు, అరోగ్య సిబ్బంధి,ప్రజలు పాల్గోన్నా రు.

స్కిల్ కాలేజీలను యువత సద్వినియోగం చేసుకోవాలి : గాది శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: స్కిల్ కళాశాలలను నేటి యువత సద్వినియోగం చేసుకుని ఆయా రంగాల్లో స్థిరపడాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు(స్కిల్ ట్రెనింగ్ అండ్ జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్ రెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లా గొల్లమూడి గ్రామంలోని ఇండయన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టూరిజం అండ్ ట్రెనింగ్ మేనేజ్మెంట్ లోని స్కిల్ కాలేజ్‌ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన కేంద్రాల్లో సుమారు1.25 వేల మంది శిక్షణ పొందితే సుమారు 90 వేలమంది గ్రామీణ ప్రాంతాల యువత ఆయా రంగాల్లో స్థిరపడ్డారన్నారు. అనం తరం ఐఐటీఎంలో శిక్షణ పొందుతున్న కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, వంటశాలలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. దీనిలో భాగంగానే స్థానిక శిక్షణ కేంద్రంలో మొక్కలు నాటి అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఐటీఎం కేంద్ర నోడల్ అధికారి డాక్టర్ మౌనిక ప్రకాష్, కేంద్ర ఇంఛార్జి డాక్టర్ పి.సర్వనన్, సీడ్ ఏపీ జె.డి.ఎం.. హైమవతి, ఏపీ.ఎస్.ఎస్. డి.సి సి.విజయ వినీల్ కుమార్, స్కిల్ కాలేజ్ సమన్వయకర్త డి.లక్ష్మి కుమారి తదితరులు పాల్గొన్నారు.

వెంకటాచలంలో గృహోత్సవాలు

హాజరైన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం వై ఎస్ ఆర్ జగనన్న కాలనీలో గృహోత్సవాలు కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తితో కలిసి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. మొదట జగనన్న గృహోత్సవాలకు సంబంధించిన శిలాఫలకాన్ని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు.. అనంతరం జగనన్న కాలనీలోని ఇళ్లలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గృహాలను ప్రారంభించారు. రాష్ట్రంలో 30 లక్షలకు పైచిలుకు పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదని కొనియాడారు.

తిమ్మారెడ్డి పాలెంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

విశాలాంధ్ర-లింగసముద్రం : మండల పరిధిలోని తిమ్మారెడ్డి పాలెం గ్రామంలో గల సచివాలయంలో ఎంపీడీవో శేషబాబు ఆధ్వర్యంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి జెసిఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి గ్రామ సర్పంచ్ తో పాటు ప్రజలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి వైద్య సహాయం

విశాలాంధ్ర - ముతుకూరు : ప్రతి ఒక్కరికి వైద్య సహాయం అందించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని పార్టీ మండల కన్వీనర్ కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మండలంలోని తాళ్లపూడి సచివాల యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో పార్టీ మండల కన్వీనర్ మెట్టవిష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధి తోపాటుగా ప్రజల ఆరోగ్యాన్ని కూడా సంరక్షించాలన్న ఉద్దేశంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ సభకు ఎంపీడీవో లక్ష్మణ కుమార్ అధ్యక్షత వహించారు. పోషక విలువలు కలిగిన ఆకుకూరలు కాయకూరలు వంటి వాటిని కూడా స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మంజుల, సుబ్బమ్మ, వైద్యులు హర్షిత, ఏఎన్ఎంలు వేళాంగిణి, వెంకటమ్మ, ఆశ వర్కర్లు, ఈవోపీఆర్డి హేమంత్ కుమార్, సచివాలయం డిడిఓ రాజేష్, ఉప సర్పంచ్ అల్లంపాటి గోపాల్, మామిడిపూడి సర్పంచ్ మస్తానమ్మ, పద్మనాభ రెడ్డి, నాయకులు దువ్వూరు హరికృష్ణ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

కంచె చేను మేసింది

ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద పక్కా నిర్మాణాలు

రిటైర్మెంట్ చెందిన రోడ్డు భవనాల శాఖ అధికారి

విశాలాంధ్ర -మనుబోలు: ఆర్ అండ్ బి శాఖకు చెందిన స్థలంలో పక్క భవన నిర్మాణం చేపట్టిన సంఘటన మండల పరిధిలోని వీరంపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద చోటుచేసుకుంది. రోడ్లు భవనాల శాఖ నందు డివిజనల్ స్థాయి అధికారిక పని చేసి రిటైర్ అయిన వ్యక్తి తన పొలానికి ముందు ఉన్న రోడ్లు భవనాల శాఖ స్థలాన్ని మరియు ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద కాపలాదారుల కోసం పక్కా భవన నిర్మాణాన్ని చేపట్టారు. దీంతో పాటు ఫ్లైఓ బ్రిడ్జి కింద ఉన్న స్థలానికి మొత్తం ఆక్రమిస్తూ కంప నాటిన సంఘటనలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇష్టారాజ్యంగా కోట్ల రూపాయలు విలువైన స్థలాన్ని కబ్జా చేస్తున్న పట్టించుకునే నాథుడే లేదంటూ ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి మనుబోలు విలేకరులు తీసుకెళ్లగా వెంటనే పరిశీలించి సంబంధిత వ్యక్తులపై చర్యలు చేపడతానని తెలిపారు. ఈ విషయంపై స్థానిక ఆర్ అండ్ బి, జె ఈ గిరినాథ్‌ను వివరణ కోరగా తమ దృష్టికి వచ్చిందని వెంటనే భవన నిర్మాణం చేపట్ట వద్దు అని హెచ్చరించిన వినకుండా భవన నిర్మాణ చేపట్టారని తెలిపారు. ఈ విషయం గురించి మా పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లినట్టు తెలిపారు.

అంగన్వాడి స్టాల్స్ భళా..

విశాలాంధ్ర- మనుబోలు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షిత కార్యక్రమం స్థానిక మండల పరిధిలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్షిత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు రోగులను పరిశీలించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన పోషకాహార యొక్క విలువలు తెలిపే అంగన్వాడి స్టాల్ అక్కడికి వచ్చిన అధికారు లను ప్రజా ప్రతినిధులను గ్రామస్తులను ఆకర్షించాయి. మనుబోలు సెక్టార్ పరిధిలో వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి సూచనలు మేరకు సూపర్వైజర్ ఆదినారాయణమ్మ పర్యవేక్షణలో అంగన్వాడి స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిట్టమూరు అనితమ్మ, అజయ్ కుమార్ రెడ్డి ,హరి గోపాల్ రెడ్డి, సర్పంచి కంచి పద్మమ్మ, మనుబోలు ఉప సర్పంచ్ జేసిఎస్ మండల కన్వీనర్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రసాద్, వైద్యాధికారి సుబ్బరాజు, సూపరెంటెంట్ రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణ, సోనీ, కృష్ణవేణి ,అనిత, మహిళా పోలీస్ లు స్థానిక ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు: సుగుణ, లక్ష్మి, దొరసానమ్మ, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

నేడు జగనన్నకు చెబుదాం

సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ విజ్ఞప్తి

విశాలాంధ్ర-జలదంకి: జలదంకీ సచివాలయాల ఆవరణలో ఈనెల 13న జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జలదంకి తాసిల్దార్ సిహెచ్ పద్మావతి తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ఈ కార్యక్రమమన్నారు. మండల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

టీచర్ శ్రీనివాసరావు మృతి చాలా బాధా కరం : టీడీపీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మండలం ఓగూరు గ్రామానికి చెందిన టీచర్ శ్రీనివాసరావు మృతి చెందడం చాలా బాధాకరమని కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు అన్నారు.గురువారం ఓగూరు లోని శ్రీనివాసరావు గృహంలోని శ్రీనివాసరావు భౌతికకాయానికి నివాళులు అర్పించారు.నివాళులు అర్పించికుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసులు, బద్దిపూడి శిఖామణి ఇతర నాయకులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మల సొంతింటి కలను నిజం చేసిన సీఎం జగన్ - మంత్రి డాక్టర్ కాకాణి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : నవరత్నాలు.పేదలందరికి ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా అక్కచెల్లెమ్మల సొంతింటి కలను నిజం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసి గృహ మహోత్సవ కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మాత్యులు పేర్కొన్నారు.నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల ఇళ్లను పూర్తి చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గురువారం కాకినాడ జిల్లా, పెద్దాపురం, సామర్లకోటలో గృహోత్సవాల్లో పాల్గొని వైయస్సార్ జగనన్న హౌసింగ్ కాలనీ లేబెట్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని వెంకటాచలం మండల కేంద్ర సమీపంలో ఉన్న వైయస్సార్ జగనన్న కాలనీ లో ఏర్పాటు చేసిన గృహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి, శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కందుకూరు, కావలి శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ లతో కలసి పాల్గొన్నారు. లేబెట్ ముఖ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని ప్రారంభించారు.తొలుత హౌసింగ్ పిడి నాగరాజు అందరికి ఇళ్ళ కార్యక్రమం ప్రగతిని వివరిస్తూ, జిల్లాలో 86,122 మంజూరు కాగా, 13,197 ఇల్లు పూర్తి కావడం జరిగిందని, సర్వేపల్లి నియోజక వర్గంలో 20,979 ఇల్లు మంజూరు కాగా, 3,300 ఇల్లు పూర్తికాబడినట్లు మిగిలిన ఇళ్ళ నిర్మాణాల పనులు పురోగతిలో వున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జి కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, హౌసింగ్ పిడి నాగరాజు, డిపిఓ సుస్మిత, సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

పాత్రికేయులు మాల్యాద్రి దశదిన కర్మ

హాజరైన తెలుగుదేశం నాయకులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో సీనియర్ పాత్రికేయులు కనుకుర్తి మాల్యాద్రి దశదినకర్మకు కందుకూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మలేశ్వరరావు హాజరై మాల్యాద్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.

ఎమ్మెల్యే అనిల్‌తో మా కుటుంబానికి ప్రాణాపాయం

టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు కప్పిర శ్రీనివాసులు ఆవేదన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైసీపీలో చేరలేదని ఎమ్మెల్యే అనిల్ మాపై కుట్ర చేస్తున్నారని టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు కప్పిర శ్రీనివాసులు, నగర మహిళా అధ్యక్షురాలు కప్పిరరేవతి పేర్కొన్నారు. నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలోనూ మాపై అనిల్ దాడి చేయించాడు. ఇప్పుడు నా కుటుంబాన్ని అంతం చేసేందుకు గుర్తుతెలియని వ్యక్తులతో రెక్కీ నిర్వ హిస్తున్నాడని ఆవేదన చెందారు.సీసీటీవీ కెమెరాలో రికార్డు అయిన రెక్కీ చేస్తున్న దృశ్యాలను మీడి యాకు విడుదల చేశారు.తన కుటుంబాన్ని అంతం చేసేందుకు కొందరికి సుపారీ ఇచ్చినట్లు తమ వద్ద పక్కా సమాచారం ఉందన్నారు.. అందులో భాగంగా ఇద్దరు వ్యక్తులు తమ ఇంటి వద్ద రెక్కి నిర్వహించారని.. అందుకు సంబంధించిన సీసీ టివి దృశ్యాలను మీడియా ముందు చూపించారు.. ఈ విలేకరుల సమావేశంలో మామిడల. మధు, ఉచ్చి భూవానేవార్ ప్రసాద్,పిట్టి సత్య, కువ్వారపు బాలాజీ, తిరుములనాయుడు,ప్రశాంత్, జహీర్, బాబూ గౌడ్, జ్ఞానేంద్ర తదితరులు పాల్గొన్నారు.

శుద్ధి నీటి ప్లాంటును రిపేరు చేయాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు: కృష్ణపట్నం గ్రామంలో కోర్టు యాజమాన్యం ఏర్పాటు చేసిన శుద్ధినీటి ప్లాంటును వెంటనే మర మ్మతులు చేసి తాగునీటిని అందించాలంటూ కృష్ణపట్నం గ్రామస్తులు ప్లాంట్ ఎదుట గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణ పట్నం పోర్టు యాజమాన్యం కృష్ణపట్నం గ్రామస్తుల కోసం శుద్ధి నీటి జలాల ప్లాంటును గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత కొన్ని నెలలుగా తరచూ మరమ్మత్తులకు జరుగుతుందని అయితే తక్షణమే దానిని రిపేర్ చేసి శుద్ధినీటి జలాలను అందించాల్సిన యాజమాన్యం వస్తే నెలల తరబడి అలాగే ఉంచేస్తుందని అందువల్ల తాము మంచినీటి కోసం అవస్థలు పడాల్సిన దుస్థితి నెలకొంది అన్నారు. ప్రస్తుతం ప్లాంట్ రిపేర్ అయి సుమారు నెలరోజులైనా నేటికీ యాజమాన్యం పట్టించుకోక పోవడంతో తాగునీటి కోసం సుమారు రాను పోను 14 కిలోమీటర్లు ఉన్నాం ముత్తుకూరుకు వెళ్లి నీటిని కొనుగోలు చేసి తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది అన్నారు. ఈ విషయంపై కోర్టు అధికారులను గ్రామస్తులు ప్రశ్నించగా తాము పంచాయతీ అభివృద్ధికి అనేక నిధులను ఇస్తున్నామని చెప్పడం జరిగిందని అయితే పంచాయతీ అధికారులు మాత్రం తమకు నిధుల విషయం చెప్పడం లేదని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు మామిడాల సీనయ్య, చింతాల రమణయ్య, పసుపులేటి గోవిందయ్య, పెదపాలెం సుబ్బయ్య, అక్కయ్య గారి రాజశేఖర్, వాకాటి వెంకటేశ్వర్లు, పెదపాలెం హరి, కట్ట గోపి, భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమర్ధవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు : మురళీమోహన్ రాజు

విశాలాంధ్ర-అల్లూరు : తెలుగు దేశం పార్టీకి బి.సి.లందరూ సపోర్టు చేసి చంద్రబాబుకు అండగా నిల వాలని తెలుగుదేశం పార్టీ భట్రాజు సాధికార సమితి జిల్లా కన్వీనర్ కె.మురళీమోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని గోగు లపల్లిలో ఇంటింటికీ బి.సి.భరోసా బాట కార్యక్రమంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మురళీమోహన్ రాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కుల అభివృద్ధి కొరకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 15 కోట్లు రూపాయలు నిధులు కేటాయించి, సంక్షేమం కోసం కృషి చేశారని తెలిపారు. మొదటి విడత మానిపెస్టోని ప్రతి ఒక్క భట్రాజు కుటుంబానికి చేరాలని కోరారు. ఈకార్యక్రమంలో భట్రాజు సాధికార సమితి నాయకులు బడభాగ్ని శ్రీదేవి కప్పా రామరాజు తదితరులు పాల్గొన్నారు.

రూరల్‌లో తిరిగి వైసిపి జెండాను ఎగురేయాలి ఎంపీ విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్నియోజకవర్గంకు సంబంధించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమీక్షా సమావేశం గురువారం కనపర్తిపాడు గ్రామంలోని విపిఆర్ కన్వెన్షన్‌హాల్లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. కనపర్తిపాడులోని విపిఆర్ కన్వెన్షన్‌లో జరిగిన నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమిక్షా సమావేశం పూర్తిస్థాయిలో విజయవంతమైనది నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ వేణుంబాక విజయసాయిరెడ్డి, రాజ్యసభ సభ్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకరండ్డి, నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిశీలకులు మెట్టుకూరు ధనంజయరెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులు హాజరయ్యారు. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా సమీక్ష సమావేశంలో రూరల్ నియోజకవర్గంలోని జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జీలు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనసేనకు మద్దతు పలికిన విద్యార్థులు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : జనసేన పార్టీకు తమ ఓటు వేస్తామని విద్యార్థులు పలువురు మద్దతు తెలిపారని, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఓటు జనసేనకే నినాదంతో తలపెట్టిన కార్యక్రమం కొనసాగుతూ ఉందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలని కోరారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలో స్కీములతో మభ్యపెడుతూ రాష్ట్రాన్ని అప్పుల్లో జగన్ ప్రభుత్వ ముంచేస్తుందని విమర్శించారు. నాలుగు సంవత్సరాల నుంచి జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయకుండా యువతని మభ్యపెడుతున్న వైయస్సార్ గారికి చమర గీతం పాడాలన్నారు. నిరుద్యోగ యువత రోజురోజుకి పెరిగిపోతుందని, ఉద్యోగాలు అందక తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా, వైద్య రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసేలా వైసిపి ప్రభుత్వ విధానాలు ఉన్నాయని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి, జనసేన పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ గౌడ్, బన్నీ, వర, కేశవ మౌనీష్, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

హైవే దొంగల ముఠా అరెస్ట్

విశాలాంధ్ర - కావలి : హైవేపై చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠాను కావలి రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి బైకులు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. గురువారం కావలి డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ వెంకట రమణ మాట్లాడుతూ బోగిరి ఆకాష్, విడవలూరు నందు, జలచిత్ర ధనుష్, బాణాల చిన్న, బాణాల యాకోబ్, ఆకుల కుమార్ ముఠాగా ఏర్పడి నేరాలకు పాల్పడినట్లు పలువురి నుండి ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ నెల ఏడో తేదీన ముద్దాయిలందరూ కలిసి కారులో బయలుదేరి గౌరవరం డాబా వద్దకు వచ్చి పెట్రోల్ బంక్ ఎదురుగా చెట్ల కింద ఒంటరిగా ఉంటూ వాహనాలు ఆపి నిద్రించే వారిని లక్ష్యంగా చేసుకొని క్యాబిన్లోకి ఎక్కి సెల్ ఫోన్లు, సీటు కింద దాచి ఉన్న నగదును దొంగిలించే సమయంలో డ్రైవర్ కి మెలకువ వచ్చి వారిని అడ్డుకోవడం జరిగిందన్నారు. ఈ ప్రయత్నంలో భాగంగా నేరగాళ్లు కత్తి తీసుకుని చంపేస్తానని బెదిరించగా లారీ దూకి డ్రైవర్ పారిపోయాడన్నారు. ఈ సందర్భంలో క్యాబిన్లో ఉన్న సెల్ఫోన్, 20వేల రూపాయలు నగదు తీసుకుని పారిపోయారని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి తన పర్యవేక్షణలో కేసును ఛేదించడం జరిగిందని తెలిపారు. ఈ ముద్దాయిలను బ్లూ మూన్ దాబా వద్ద అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి వారి వద్ద నుండి మూడు లక్షల విలువ కలిగిన 3 పల్సర్ మోటార్ బైకులు, ఒక సెల్ ఫోన్, రూ.12000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ రాజేష్, ఎస్సై సుమన్ పాల్గొన్నారు.

వైభవంగా గంధ మహోత్సవం

ప్రత్యేక బందోబస్తు నిర్వహించిన పోలీసులు..కిక్కిరిసిన భక్తజనం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేటలో వెలసి ఉన్న శ్రీ హజరత్ సయ్యద్ కాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి 250 ఉరుసు గంధ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వక్ఫ్‌బోర్డు అధికారుల ఆదేశాల మేరకు ఏఎస్ పేటకు చెందిన, ఎస్ డి ఫయాజ్ అహ్మద్ను ఉన్నతాధికారులు ఏడాది దర్గాకు గంధం తీసుకెళ్లే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఆమేరకు ఆత్మకూర్ ఆర్ డి ఓ, డిఎస్పీలు దగ్గరుండి గొడవలు లేకుండా గంధం సజావుగా జరిగే విధంగా ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఏడాది లాగే కాకుండా ఈ ఏడాది ఫయాజ్ అహ్మద్ ఇంటి వద్ద నుంచి గంధం ముస్లిం పెద్దల, అధికారుల సమక్షంలో గంధకలశంలో కలిపారు. భారీ బందోబస్తు మధ్య బాణాసంచా పేలుళ్ల డప్పు వైద్యాల మధ్య గంధం ఫయాజ్ అహ్మద్ తలపై ఉంచుకొని దర్గాకు తీసుకువెళ్లారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు అనంతరం శ్రీ హజరత్ వారి సమాధికి గంధ లేపనం చేసి భక్తులకు గంధం పంచి పెట్టారు. దర్గా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహమ్మద్ హుస్సేన్ పర్యవేక్షణలో డిఎస్పి కోటారెడ్డి సిఐ రవికుమార్ ఎస్సైలు బందోబస్తు నిర్వహించారు.

మీ ఫ్యాన్ రెక్కలువిరిగిపోతున్నాయి..బిజెపి అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:సజ్జల రామకృష్ణ రెడ్డి ప్రభుత్వ సలహాదారుడు కంటే సకల శాఖ మంత్రి అనడం మంచిది. అని బిజెపి అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం నెల్లూరు బిజెపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటమిభయంతోప్రజలను,ప్రతిపక్షలను వైసీపీ ఇబ్బంది పెదు తుంది.. పురందీశ్వరి పై గాల్లో తిరిగే సియం, సకల శాఖల మంత్రి విమర్శించడం హాస్యాస్పదంముఖ్యమంత్రి బయటకు వస్తేప్రతిపక్షాలు హౌస్ అరెస్టు చేస్తున్నారు. పోలీస్లను అడ్డుపెట్టుకొని పాలన సాగిస్తున్నాడు జగన్. రాష్ట్రంలో ఐపీసీ కాదు.. వైసీపీ సెక్షన్లు నడుస్తున్నాయి..పోలీసులను అడ్డు పెట్టుకొని ఎక్కువ కాలం ప్రజాగ్రహాన్ని ఆపలేరుఇప్పటికే వైసిపీ పార్టీని వదిలియంపి ఎమ్మెల్యే వెళ్లిపోతున్నారు.వెంటనే సజ్జల బిజెపికి క్షమాపణ చెప్పాలినోరు తెరచిమాట్లాడితేకేసులు పెడుతున్నాడు ..మాట్లాడితే భూతుల శాఖ మంత్రి కొడాలి నానితో తిట్టిస్తున్నాడు జగన్..పురందేశ్వరి మొదట ప్రాధాన్యత పార్టీకి ఇస్తున్నారు తరువాతే కుటుంబానికి ఇస్తున్నారు.. జగన్మోహన్ రెడ్డికి ధైర్యం ఉంటే.. మద్యం మీద సీబిఐ విచారణ డిమాండ్ చేయాలి అని భాను ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారుఅన్నింటిలో డిజిటల్ ట్రాన్సక్షన్ ఉంది. ఒక్క మద్యం అమ్మకాల్లో తప్పా.మద్యం అమ్మకాలతో ప్రజల రక్తం తాగుతున్న వైసిపీ నాయకులు జేబులు నింపుకుం టున్నారు.రాష్ట్ర ప్రభుత్వం 10లక్షలకోట్లుఅప్పులపాలుఅయ్యింది రాష్ట్రంలో ఉన్నది ఆర్థిక మంత్రి కాదు. అప్పుల శాఖ మంత్రి.రాష్ట్రంలో వ్యాపారాస్తులు పెట్టుబడులు కమిషన్లు ఇవ్వలేక వెళ్లిపోతున్నారు.. 2019 ఆఫీడవిట్లో వైసిపీ ఎమ్మెల్యే, యంపిల ఆదాయం ఇప్పటికి ఆదాయానికి చాల తేడా ఉంది..చంద్రబాబు అరెస్ట్‌కి బిజెపికి ఎలాంటి సంబంధం లేదు.చంద్రబాబు అరెస్ట్ ముఖ్యమంత్రి నాకు తెలియదు అనడం విడ్డురం.సీఐడి రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉండే సంస్థ.. అవగాహన లేకే బిజెపి మీద ఆరోపణలు.మోదట అమరావతి రాజదాన్ని అని చెప్పి ఇప్పుడు మూడు రాజ దానులు, విశాఖ రాజదాన్ని అంటున్నాడు జగన్..బిజెపి అమరావతి రాజ దానికి కట్టుబడి ఉంది..వైసిపీ సంక్షేమ పథకాలు ప్రజలను సంక్షోభంలోకి తీసుకుపోతుంది అని భాను ప్రకాష్ రెడ్డి అన్నారు ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసన

విశాలాంధ్ర-కందుకూరు :రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుగాఆదేశాలతో కందుకూరు పట్టణంలోని 3వ వార్డ్ ఉప్పు చెరువు ఏరియాలో బాబుతో నేను కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఇంటింటికి తిరుగుతూ... చంద్రబాబు అక్రమ అరెస్టు, స్కిల్ డెవలప్మెంట్ కేసులో వాస్తవాలు, జగన్ కుట్రల గురించి కరపత్రాల ద్వారా వివరించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు ఎలాంటి తప్పు చేయకపోయినా, ఆయన అరెస్టు చేసి జైల్లో పెట్టారని, అదంతా జగన్ రాజకీయ కక్షలో భాగమని నేతలు పేర్కొన్నారు. ప్రజలంతా చంద్రబాబుకు అండగా ఉన్నారని, ఆయన త్వరలోనే నిర్దోషిగా బయటకు వస్తారని అన్నారు. జగన్ దుర్మార్గాలను ప్రతి ఒక్కరూ గమనిస్తూ, రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పువ్వాడి కోటయ్య, వేముల ప్రసాద్ చుండూరు శ్రీను, షేక్ కరిముల్లా, కంసాని మయూరి, ఇత్తడి శ్రీలక్ష్మి, యర్రా ముసలయ్య, ఇత్తడి సురేష్ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, గోచిపాతల మోషే, చిలకపాటి మధు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ మున్నా, షేక్ సలాం, షేక్ రూబీ, షేక్ ఫిరోజ్, సయ్యద్ జియావుద్దీన్, షేక్ గౌస్ బాషా, మచ్చ మనోహర్, గుమ్మ శివ, అత్తంటి శివకృష్ణ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు..

జపాన్‌లో సుజుకి సాగర అసెంబ్లీ ప్లాంట్ ను సందర్శించిన భారత పార్లమెంటేరియన్ బృందం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జపాన్ లోని సుజుకి సాగర అసెంబ్లీ ప్లాంట్ ను భారత పార్లమెంటేరియన్ బృందంసందర్శించింది. ఈసందర్భంగా సుజికి అసెంబ్లీ ప్లాంట్ లోని వివిధ విభాగాలలోజరుగుతున్న కార్యకలాపాలను పార్లమెంటు సభ్యులకు ప్లాంట్ సిబ్బందివివరించారు. తదుపరి పార్లమెంటేరియన్ బృందంతో సుజుకి మోటార్ కార్పొరేషన్ ప్రస్తుత ఛైర్మన్ ఒసాము సుజుకి, సుజుకి మోటార్ కార్పొరేషన్ ప్రస్తుత ప్రెసిడెంట్ తోషిహిరో సుజుకి భేటీ అయ్యారు. చైర్మన్ ఒసాము సుజుకి భారత పార్లమెంటేరియన్ బృందంతో మాట్లాడుతూ మార్చి 1920 సుజుకి లూమ్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీగా ప్రారంభించబడినదని, జూన్ 1954 లో పేరును సుజుకి మోటార్ కో. లిమిటెడ్‌గా మార్చబడిందని, అక్టోబర్ 1990 పేరును సుజుకి మోటార్ కార్పొరేషన్‌గా మార్చబడిందని తెలిపారు. 31 మార్చి, 2023 నాటికి 138,370 మిలియన్ యెన్ల టర్నోవర్ కలిగిన అతిపెద్ద మోటార్ కంపెనీ అని తెలిపారు. 16550 మందికి ఈ ప్లాంట్లో ఉపాధి కల్పిస్తున్నామని, ఆటోమొబైల్స్, మోటార్ సైకిల్స్, అవుట్‌బోర్డ్ మోటార్లు, మోటరైజ్డ్ వీల్‌చైర్లు, ఎలక్ట్రో సీనియర్ వాహనాలు మొదలైనవి సుజుకి మోటార్ కార్పొరేషన్ తయారు చేస్తుందని తెలిపారు.సుజుకి మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తోషిహీరో సుజుకి మాట్లాడుతూ భారతదేశ మార్కెట్ సుజుకి కంపెనీకి ప్రముఖమైన భాగస్వామ్య మార్కెట్ అని రాబోయే రోజుల్లో సుజుకి కంపెనీ పరిశ్రమలను భారత్‌లో ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. తదుపరి భారత పార్లమెంటేరియన్ల బృందం సుజుకి మ్యూజియంను సందర్శించారు.

విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలపై భారం జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెబుదాం

సిపిఐ నెల్లూరు నగరకార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: పెంచిన కరెంటు చార్జీలు తగ్గించే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9 నుండి16 తేదీ వరకు పోరాటాలు చేస్తామని సిపిఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) నెల్లూరు నగర సమితి ఆధ్వర్యములో పెంచిన కరెంటు ఛార్జీలను నిరసిస్తూ గురువారం వనంతోపు సెంటర్ నుండి బి.వి.నగర్ వరకు ర్యాలీగా కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగాసి.పి.ఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్రసాయి మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎన్నికలు అయిన తర్వాత అధికార దాహంతో ఇచ్చిన హామీలు మర్చిపోవడం సిగ్గుచేటు ఉచిత కరెంటు ఇస్తానని నమ్మబలికి ఇవాళ స్మార్ట్ కరెంట్ మీటర్ల పేరుతో సర్వీస్ ఛార్జీలు సర్చార్జీలు విధిస్తూ ప్రజలపైదినపుభారాన్నిమోపుతున్నారని అరిగెలసాయి విమర్శించారు .ఈరోజు సామాన్య మానవుడు తన ఇంటికి అయిన కరెంటు చార్జీలకు అదనంగా ఈ ఈ మొత్తాన్ని కట్టలేకచాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ స్మార్ట్ మీటర్ల తయారీ బాధ్యత ఆదానికి అప్పగించి ప్రజల సొమ్ము దోచుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు బిజెపి తానా అంటే తందానా అనే జగన్మోహన్ రెడ్డికి తను చేసే తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లి కరెంటు చార్జీలు తగ్గేవరకు పోరాటాల ద్వారా తగిన బుద్ధి చెప్పి 2024 ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి జిల్లా గౌరవాధ్యక్షులు కె.ఆంజనేయులు , ఏ.ఐ.టి.యు.సి జిల్లా అధ్యక్షులు పి.జిలానీఖాన్ , సి.పి.ఐ నగర నాయకులు వాటంబేటి నాగేంద్ర బాబు , షేక్.ముక్తియార్ , పి.లీలామోహన్ , కె.సతీష్ , సి.హెచ్.సుబ్బరాయుడు , టి.సుబ్రమణ్యం , జిల్లా సమితి సభ్యులు వై.ఆదినారాయణ , సి.హెచ్.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా వామపక్షాల నిరసన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: వామపక్షాల పిలుపు మేరకు విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వారం పాటు సాగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం నెల్లూరు గాంధీ పార్క్, సండే మార్కెట్, ట్రంక్ రోడ్డు మీదగా ఏ సి సెంటర్ వరకు సిపిఐ ఎంఎల్ ,సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, విద్యుత్ స్మార్ట్ మీటర్లను పెట్టరాదని,ట్రూ అప్ , సర్దుబాటు చార్జీల వసూళ్లను వెంటనే నిలిపివేయాలని, చౌక ధరలకే నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నాయకులు పి. యానాదయ్య , ఎ ఐ ఎఫ్.టి యు నాయకులు పి శరవణన్, స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి పి. కొండమ్మ, సండే మార్కెట్ నాయకులు హఫీజ్, సంధిల్ కుమార్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి

విశాలాంధ్ర - కావలి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలం తాళ్లపాలెం పంచాయతీలో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి గురువారం పౌష్టికాహారం పంపిణీ చేసింది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలు గురించి ఆరా తీశారు. అనంతరం ఆమె బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. తాళ్లపాలెం పంచాయతీలో సమస్యలపై ఆమె ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జడ్పీటీసీ జంపాని రాఘవులు, రాష్ట్ర గౌడ్ సంఘం డైరెక్టర్ నాయుడు ప్రసాద్, మండల జేసీస్ కన్వీనర్ శ్రీనివాసులు, తాళ్లపాలెం సర్పంచ్ సురేష్, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మృతి

- సంతాపం తెలిపిన ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు

విశాలాంధ్ర - కావలి: స్థానిక వెంగళరావు నగర్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పద్మ తులసి అనారోగ్యంతో బెంగళూరులో మరణించారు. గురువారం ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రెండు నిమిషాల పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది సంతాప సూచకంగా మౌనం పాటించి ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ దేవుని ప్రార్థన చేశారు. తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియ చేసారు. ఉపాధ్యాయినిగా, ప్రధానోపాధ్యాయురాలుగా ఆమె చేసిన సేవలను గూర్చి, పిల్లల పట్ల ఆమె చూపే శ్రద్ధ, ఆప్యాయత లను, విద్యా ప్రమాణాలను పెంచడంలో ఆమె చేసిన అపారమైన కృషిని పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ కొనియాడుతూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బి. శాంత కుమారి, బి.శర్వాణి, కెయస్.అంజాద్ అలి, టి.కొండారెడ్డి, షేక్. సాబిరా బేగమ్, ఏ. శ్రీ లక్ష్మీ, వై.రజని, కె. విజయలక్ష్మి, బి.సుమనా, ఏవి సుబ్బయ్య, వై ఏసురత్నం,షేక్ మహబూబ్ మస్తాన్, వి.హేమలత,షేక్ .సఫియా, సిహెచ్.అనురాధ, కె.జయప్రకాష్, టి.కనకలక్ష్మి, జి.మారమ్మ తదితరులు పాల్గొన్ని ఘన అశ్రు నివాళులు అర్పించారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర - కావలి : సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణ పరిసర ప్రాంతమైన సర్వాయిపాలెం గిరిజన ప్రాంతంలోని గిరిజనులకు స్థానిక రామ్మూర్తి పేట కు చెందిన కేదారి నరసిహారావు - శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె కేదారి మానస సహకారంతో అన్నదానం చేశారు. అలాగే పట్టణంలోని వాయునందన ప్రెస్ వీధికి చెందిన కె .సాయి సునీల్ పుట్టినరోజు సందర్భంగా వారి అక్కలు కె.సునంద, సుష్మలు బాలకృష్ణ రెడ్డి నగర్ లోని గిరిజనులకు భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ నేడు తమ సంస్థ ద్వారా పేదలకు అన్నదానం చేసిన కే మానస, సునంద, సుష్మ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. అలాగే ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న సాయి సునీల్ కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేదారి శ్రీలక్ష్మి, షేక్.షఫీ పాల్గొన్నారు.

డిబిఎస్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ

విశాలాంధ్ర - కావలి: స్థానిక మద్దూరుపాడులోని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులకు వ్యక్తిత్వవికాసం, సాఫ్ట్ స్కిల్స్ పై శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షణ నిపుణుడు, వాల్మీకి గ్రూప్ డైరెక్టర్ చంద్రశేఖర వాల్మికి విద్యార్థులకు శిక్షణ అందించారు. భాషా నైపుణ్యం, వ్యక్తి ప్రవర్తన తో పాటు విజయాన్ని ప్రభావితం చేసే తొమ్మిది లక్షణాలు గురించి, విద్యార్థులు వాటిని అలవర్చుకోవలసిన విధివిధానాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ ప్రథమ సంవతరము నుండి విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్ , వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ ఇప్పించడం ద్వారా విద్యార్థులకు ఉద్యోగా ఎంపికలలో ఉపయోగ పడుతుందని, నూరు శాతం ఉద్యోగిత కల్పనే లక్ష్యంగా విద్యార్థులను తీర్చి దిద్దుతున్నామని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి వి రావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాపరంగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, వాటిని అంది పుచ్చుకుని విద్యార్థులు బంగారు భవిష్యత్తును ఏర్పరుచుకోవాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి జి. రమేష్ బాబు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.